858) రామక్రియ / అఠాణ

ప॥ ఈతడువో రాముడు ఏకాంగవీరుడు। ఏతలజూచినా తానై ఇరవుకొన్నవాడు॥

చ॥ చిఱుత ప్రాయమునాడు శివునివిల్లువిఱిచి।మెఱసి సీతను పెండ్లాడి మించినవాడు।
తఱి పదునాలుగు వేల దానవుల నిమిషాన। జఱసి తానొక్కడే చదిపిన వాడు॥

చ॥ ఓడకవిల్లెక్కుపెట్టి ఊరకే ఒక్కమ్ముమన। ఏడు తాళ్ళు ధరను కూలవేసినవాడు।
జూడాగా కొండలచేత జలనిధి గట్టించి। వేడుకతో లంక మీద విడిసిన వాడు॥

చ॥ రావణ కుంభకర్ణాది రాకాసుల పరిమార్చి। ఈవల అయోధ్యాపట్నమేలిన వాడు।
శ్రీవేంకటాద్రిమీద జేరి మాల్యవంతమున। వేవేలు చందములను వెలసినవాడు॥